# భారతదేశ చరిత్ర

## భారత జాతీయోద్యమం

**1.** భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?

1) అకడెమిక్ అసోసియేషన్

2) బెంగాల్ భూస్వాముల సంఘం

3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం

4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

**2.** అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?

1) హెన్రీ డిరోజియో
2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

**3.** కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.

I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851

1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

**4.** లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?

1) సురేంద్రనాథ్ బెనర్జీ
2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే
4) విలియం వెడ్డర్‌బర్న్

**5.** 1876లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?

1) జి.వి. జోషి
2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్
4) కె.టి. తెలాంగ్

**6.** 1884లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?

1) సుబ్రహ్మణ్య అయ్యర్
2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్
4) గాజుల లక్ష్మీనరసు

**7.** ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?

1) గాంధీజీ
2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద
4) దాదాభాయ్ నౌరోజీ

**8.** 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?

1) క్రిస్టోదాస్ పాల్
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ
4) థాంప్సన్ గారట్

**9.** 1883లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?

1) ఎ.ఒ. హ్యూమ్
2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ
4) పండిత అయోధ్యనాథ్

**10.** భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?

1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

**11.** తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?

1) 76
2) 78
3) 72
4) 79

**12.** భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?

1) ఎ.ఒ. హ్యూమ్
2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

**13.** కింది అంశాలను జతపరచండి.

I) జార్జి యూలె — A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ — B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు — C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు — D) కాన్పూర్

1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

**14.** 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?

1) విలియం వెడ్డర్‌బర్న్
2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ
4) చార్లెస్ బ్రాడ్‌లా

**15.** 1924లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?

1) వార్ధా
2) గయ
3) కలకత్తా
4) బెల్గాం

**16.** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?

1) గాంధీజీ
2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

**17.** మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?

1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

**18.** బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?

1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్

3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

**19.** వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?

1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్

3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

**20.** భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?

1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ

3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

**21.** బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?

1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ఫ్రిన్స్‌బరి

3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

**22.** 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?

1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద

3) దాదాభాయ్ నౌరోజీ 4) స్వామి దయానంద సరస్వతి

**23.** 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?

1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ

3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

**24.** 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?

1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్

3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

**25.** మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?

1) నానా ఫడ్నవీస్ 2) తిలక్

3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

**26.** రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?

1) తిలక్ 2) లాలాలజపతిరాయ్

3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్

**27.** 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?

1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్

3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

**28.** గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?

1) గాంధీజీ 2) తిలక్

3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

**29.** 1905లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?

1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం

2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం

3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం

4) 1905లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

**30.** 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?

1) ఫిరోజ్ షా మెహతా
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే
4) దాదాభాయ్ నౌరోజీ

**31.** 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?

1) తిలక్
2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్
4) భగత్‌సింగ్

**32.** అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?

1) లాలాలజపతిరాయ్
2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్
4) దర్శి చెంచయ్య

**33.** 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?

1) బిపిన్ చంద్రపాల్
2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్
4) ఎవరూ కాదు

**34.** వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?

1) బాలగంగాధర తిలక్
2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్
4) శిశిర్‌కుమార్ ఘోష్

**35.** భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?

1) బాలగంగాధర తిలక్
2) గోఖలే
3) లాలాలజపతిరాయ్
4) సుభాష్ చంద్రబోస్

**36.** మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?

1) లాలాలజపతిరాయ్
2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్
4) లాలా హరదయాళ్

**37.** 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?

1) ఆంధ్ర కేసరి
2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి
4) లోకమాన్య

**38.** సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921లో స్థాపించిన నాయకుడు ఎవరు?

1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్
4) గోపాలకృష్ణ గోఖలే

**39.** న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?

1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్

3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

**40.** పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?

1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్

3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

**41.** వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?

1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్

3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

**42.** ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?

1) తిలక్ 2) అరవిందుడు

3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

**43.** వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?

1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్

3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

**44.** ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?

1) 1905, అక్టోబరు 6 2) 1905, అక్టోబరు 16

3) 1919, ఏప్రిల్ 6 4) 1909, ఏప్రిల్ 16

**45.** భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1853 2) 1883 3) 1886 4) 1892

**46.** భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?

1) ఇండియన్ యూనియన్ 2) ఇండియన్ అసోసియేషన్

3) ఇండియన్ నేషనల్ యూనియన్ 4) ఇండియన్ నేషనల్ లీగ్

**47.** 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?

1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ

3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

**48.** ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?

1) అరవిందుడు 2) రవీంద్రుడు

3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

**49.** ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?

1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ

3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

**50.** 1905, జులై 19న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది

1) 1905, అక్టోబరు 16
2) 1906, అక్టోబరు 16
3) 1905, ఏప్రిల్ 6
4) 1906, ఏప్రిల్ 6

**51.** 1905లో బెనారస్‌లో జరిగిన మొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?

1) లాలాలజపతిరాయ్
2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్
4) దాదాభాయ్ నౌరోజీ

**52.** వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?

ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.

బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.

సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.

డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.

1) ఎ, బి సరైనవి
2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి
4) అన్నీ సరైనవి

**జవాబులు**

1-2; 2-1; 3-4; 4-2; 5-2; 6-1; 7-3; 8-4; 9-3; 10-2; 11-3; 12-3; 13-2; 14-3; 15-4; 16-3; 17-4; 18-1; 19-2; 20-3; 21-2; 22-3; 23-4; 24-1; 25-4; 26-1; 27-1; 28-2; 29-4; 30-2; 31-1; 32-1; 33-3; 34-3; 35-1; 36-1; 37-2; 38-2; 39-2; 40-3; 41-2; 42-4; 43-3; 44-2; 45-3; 46-3; 47-1; 48-1; 49-3; 50-1; 51-3; 52-3.

**రచయిత: బి. నాగరాజు**

www.eenadupratibha.net